క్రీడలతో స్నేహభావం..



డాక్టర్ వికాస్ మెమోరియల్ క్రికెట్ కప్ గెలుచుకున్న సీసీఐ స్పోర్ట్స్ క్లబ్

తాండూరు రూరల్, ఫిబ్రవరి 2: క్రీడలతో స్నేహాభావం పెరుగుతోందని తాండూరు మండలం, కరణ్‌కోట సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) జనరల్ మేనేజర్ అమిత్ నిరంజన్ అన్నారు. ఆదివారం కరణ్‌కోట గ్రామంలో డాక్టర్ వికాస్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ జరిగింది. ఫైనల్ మ్యాచ్‌లో సీసీఐ స్పోర్ట్స్ క్లబ్, కరణ్‌కోట యూత్ క్లబ్ క్రికెట్ జట్లు పోటీ పడ్డాయి. ఈ పోటీల్లో సీసీఐ స్పోర్ట్స్ క్లబ్ విజయం సాధించింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించిన జట్టుకు మనీ ప్లైజ్ రూ.8 వేలు, రన్నర్‌గా నిలిచిన కరణ్‌కోట యూత్ క్లబ్ జట్టుకు రూ.4 వేల మనీ ప్లైజ్ నిర్వాహకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు మైల్వార్‌రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ శరణుబసప్ప, సీసీఐ జనరల్ మేనేజర్ అమిత్ నిరంజన్‌లు అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా మ్యాచ్‌లు జరగాయని, మొత్తం 8 జట్టు పోటిపడ్డాయని తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు కొత్త నర్స య్యగౌడ్, డాక్టర్ ప్రవీణ్, యువ నాయకులు సుధాకర్, తదితరులు ఉన్నారు.

యాలాల, ఫిబ్రవరి 2: మండల పరిధిలోని రాఘవాపూర్ గ్రామంలో ఆదివారం రక్తమైసమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనామహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆడపడుచులు మైసమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. చల్లని చూపుతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో, ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని ఆ తల్లిని కోరుకున్నారు. పోతురాజుల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రం ప్రారంభం

ఉచిత టైలరింగ్ కేంద్ర ప్రారంభోత్సవంలో పాల్గొన్న నాయకులు

కులకచర్ల, ఫిబ్రవరి 2 : చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్ గ్రామంలో ఎక్కాల్ గ్రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణా కేంద్రాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సభ్యులు తెలిపారు. ఆదివారం మరికల్‌లో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. మూడు నెలల పాటు ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని, రెండు బ్యాచ్‌లతో ఒక బ్యాచ్‌కు 20 మంది బాలికలకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వివరాలకు 9908800284 నంబర్‌ను సంప్రదిం చాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కట్టా రామ్మోహన్‌శర్మ, మండల నాయకులు దామోదర్‌రెడ్డి, గడ్డం పురుషోత్తం, మల్లేశ్, కృష్ణాజి, శివస్వాములు పాల్గొన్నారు.

కేంద్ర న్యాయశాఖ మంత్రితో భేటీ..

బషీరాబాద్, ఫిబ్రవరి 2 : కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్‌జీతో తెలంగాణ సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు మానికేశ మహాసంస్థానం పీఠాధిపతి శంకర్‌స్వామి ఆదివారం ఢిల్లీలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష గృహాలు లక్ష్మీ నిలయాలు అనే కార్యక్రమంలో భాగంగా కలిసినట్లు తెలిపారు. కార్యక్రమం పట్ల కేంద్ర మంత్రి సంతో షాన్ని వ్యక్తం చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమం దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన కార్యక్ర మమని అభినందించినట్లు చెప్పారు.

అమెరికాలో ఉద్యోగం పేరుతో మోసం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 2: అమెరికాలో ఉద్యోగం ఇప్పిస్తానం టూ నమ్మించి మోసం చేసిన వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బంజా రాహిల్స్ రోడ్ నం. 12లోని సయ్యద్‌నగర్‌లో నివాసం ఉంటున్న ఎండీ.అజారుద్దీన్ అనే యువకుడికి టోలీచౌకికి చెందిన అజీజ్ అనే వ్యక్తి జాఫర్ ఖాన్ రిజ్వీ అనే వ్యక్తిని పరిచయం చేశాడు. తాను అమెరికాలో ఉద్యోగం చేసి వచ్చానని, తనకు అనేకమందితో పరి చయాలు ఉన్నాయని రిజ్వీతో పాటు అతడి భార్య అజ్రా ఫాతిమా నమ్మబలికారు. అమెరికాలో ఉ ద్యోగం ఇప్పిస్తా నంటూ నమ్మించడంతో పాటు రెండు దఫాలుగా రూ.1.10 లక్షలు ఇచ్చాడు. టెక్సాస్‌లోని ఓ హోటల్‌లో ఉద్యోగం ఖరారు అయిందని త్వరలోనే వీసా వస్తుందని గత కొన్ని నెలల నుంచి సాగదీస్తున్నాడు. దీంతో అనుమానం వచ్చి గట్టిగా నిలదీయడంతో ముఖం చాటేయడంతో పాటు బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీంతో బాధితుడు ఆదివారం పోలీసులకు ఫిర్యాదు చేయగాకేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బస్సుషెల్టర్ లేక రోడ్డుపైనే పడిగాపులు

■ శంకుస్థాపన చేశారు.. నిర్మాణం మరిచారు ■ ఇబ్బందులు పడుతున్న స్కూల్ విద్యార్థులు

పూడూరు, ఫిబ్రవరి 2 : సమయానికి బస్సులు లేక కూర్చోవడాని షెల్టర్ లేక మోడల్ స్కూల్ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొం టున్నారు. బస్సుల కోసం వేచి ఉండే విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక రోడ్డుపైనే ఉంటున్నారు. పూడూరు మండల పరిధిలోని మోడల్ స్కూల్‌ను ఐదు సంవత్సరాల క్రితం వికారాబాద్-మన్నెగూడ రోడ్డు మార్గంలోని ఎన్కెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించారు. పాఠ శాలలో ఆరో తరగతి నుంచి ఇంటర్ సెకండ్‌ఇయర్ వరకు 300 లకు పై విద్యార్థులు చదువుతున్నారు. ఈ పాఠశాలలో కేవలం పూడూరు మండల పరిధికి చెందిన విద్యార్థులే కాకుండా వికారాబాద్, నవాబు పేట్, పూడూరు, పరిగి తదితర మండలాలకు చెందిన విద్యా ర్థులు ప్రతి రోజూ ఆర్టీసీ బస్సులో వచ్చి చదువు కుంటున్నారు. మోడల్ స్కూల్‌లో ఇంగ్లిష్ మీడియం కావడంతో చాలా మంది నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లలే అధికంగా ఉన్నారు. ప్రైవేట్ పాఠశాలలో చదివిస్తే ఆ పాఠశాల యజమాన్యం వారే గ్రామాలకు సొంత బస్సు లను పంపించి విద్యార్థులను పాఠశాలకు తీసుకు వెళ్తారు. ప్రతి నెలా బస్ పాస్‌కు, పాఠశాల ఫీజులను చెల్లించే స్థోమత లేకనే ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో చదివిస్తునట్లు విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటు న్నారు. వికారాబాద్, హైదరాబాద్ నగరానికి ప్రతి నిత్యం వందల సంఖ్యలో ఆర్టీసీ బస్సులు నడుపుతున్న విద్యార్థులకు మాత్రం సరైన సమ యాలకు బస్సులు లేక రోడ్డుపై గంటల తరబడి వేచి ఉండా ల్సిందే. పాఠశాల సమీపంలో బస్ షెల్టర్ లేక వర్షాలు, ఎండలు, ఈదురు గాలులు వచ్చిన రోడ్డుపైన విద్యార్థులు ఉండాల్సివస్తుంది. వికారాబాద్-మన్నెగూడ చౌరస్తాకు ఇరు నగరాలకు మార్గ మధ్యలో పాఠశాల ఉం డటంతో బస్సులు అక్కడి నుంచే నిండుగా ప్రయాణికు లతో వస్తాయి. కనీసం బస్ షెల్టర్ కూడా లేక, కూర్చోవడానికి సౌకర్యం లేక పోవడం వల్ల విద్యార్థులు రోడ్డుపై గంటల తరబడి నిరీక్షిస్తూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో రోడ్డు పక్కనే ఉన్న విద్యా ర్థినిని వాహనం ఢీకొనగా తీవ్ర గాయాలు అయిన ఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత ఆర్టీసీ అధికారులు స్పందించి పాఠశాల సమ యాను కూలంగా బస్సులను నడపాలని విద్యార్థులు వారి తల్లిదం డ్రులు కోరుతున్నారు. మోడల్ స్కూల్ వద్ద బస్‌షెల్టర్ నిర్మాణంకోసం 2015 జూలై మాసంలో అప్పటి జిల్లా మాజీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కలిసి భూమి పూజ చేశారు. బస్సులు వచ్చేవరకు విద్యార్థులు రోడ్డుపైనే ఉంటున్నరని అప్పట్లో నాయకులు సునీతామహేందర్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో స్థానిక నాయకులైన అప్పటి జడ్పీటీసీ, ఎంపీటీలతో కలిసి మోడ ల్ స్కూల్ విద్యార్థులకు బస్ షెల్టర్ కోసం రూ. 4.50 లక్షల నిధులను మంజూరు చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులు కూడ రోడ్డు పక్కనే షెల్టర్ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. కాని ఇప్పటి వరకు నిర్మాణంపై దృష్టి పెట్టడం లేదనే విమర్శలు విద్యార్థుల నుంచి వారి తల్లిదండ్రుల నుంచి వ్యక్తమౌతున్నాయి. ఇప్పటికైనా ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, స్థానిక ప్రజా ప్రతి నిధులు స్పందించి త్వరగా రోడ్డు పక్కనే షెల్టర్ నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు.

ధారూరు, ఫిబ్రవరి 2: వికారాబాద్ పట్టణంలోని క్లబ్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం ఆరవ నేషనల్ ఓపెన్ కరాటే, కుంగ్-ఫూ చాంపియన్‌షిప్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గెలు పొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు.

ఎమ్మార్పీఎస్ కార్యక్రమానికి తరలి రావాలి

కులకచర్ల, ఫిబ్రవరి 2 : హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించే లక్షడప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమానికి భారీగా తరలిరావాలని కులకచర్ల మండల దళిత యువశక్తి యువజన సంఘం అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఘనాపూర్ గ్రామంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కార్యక్రమానికి దళితులు భారీగా తరలిరావాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, జిల్లా నాయకులు జంబు వెంకటయ్య, ఏపీఎం బంద య్య, సలహాదారులు బుచ్చయ్య, సురేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య, ఉపాధ్యక్షులు మొగులయ్య, దొమ్మ బాబు, కృష్ణ, ల్యాగల చంద్రయ్య, కార్యదర్శి కృష్ణ, సలహాదారులు వెం కట్, ప్రధాన కార్యదర్శి భాను, వెంకట్ పాల్గొన్నారు.

నుమాయిష్‌లో స్వల్ప విషయమై వివాదం..

ఇరువర్గాలు పరస్పర దాడి.. పలువురికి గాయాలు.. ఇరువర్గాలపై కేసులు

సుల్తాన్‌బజార్, ఫిబ్రవరి 2 : నుమాయిష్ లోపల కొందరు స్టాల్ హోల్డర్లు శుక్రవారం స్వ ల్ప విషయమై ఎగ్జిబిషన్ సిబ్బందిపై చేయిచేసుకోగా.. శనివారం అర్ధరాత్రి నుమాయిష్ 1నంబర్ గేట్ వెలుపల స్టాల్ హోల్డర్లకు,స్థానికుల మధ్య ఘర్షణ జరిగి ఇరువర్గాలు పరస్పరం దాడి చేసు కొని రాళ్లు రువ్వుకున్నారు. దీంతో స్థానికంగా తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. స మాచారం అందుకున్న పోలీసులు ఇరువర్గాల ను సముదాయించి.. దాడికి పాల్పడిన ఇరువర్గాలపై కేసులు నమోదు చేశారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో కొనసాగుతున్న 84వ అఖిల భారత ప్రదర్శ న(నుమాయిష్)కు లోప ల, వెలుపల పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేసి ఎప్ప టికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అలాగే..ఎగ్జిబిషన్ సొసైటీ తరపున నుమాయిష్‌లో ప్రైవేట్ సెక్యూ రిటీ ఏజెన్సీ సిబ్బందితోపాటు ఎగ్జిబిషన్ సొసైటీకి అనుబంధంగా వా లంటీర్లు పని చేస్తున్నారు. శుక్రవారం రాత్రి నుమాయిష్‌లోని ఓ స్టాల్‌లో బయటి నుంచి వచ్చిన వ్యక్తులతో గొడవ జరి గింది. విషయ ం తెలుసుకునేందుకు అక్కడికి వెళ్లిన ఎగ్జిబిషన్ సిబ్బందిపై స్టాల్ నిర్వాహకులు దాడి చేశారు. దీంతో నుమాయిష్‌లోని పోలీస్ ఔట్ పోస్టులో బాధిత ఎగ్జిబిషన్ సిబ్బంది ఫిర్యాదు చేశారు. శనివారం రాత్రి నుమాయిష్ గేట్ నంబర్ 1 నుంచి బయటికి వచ్చిన కొందరు స్టాల్ హోల్డర్‌లు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా అక్కడే ఉన్న స్థానిక యువకుల మధ్య జరిగిన స్వల్ప వివాదంతో పరస్పరం దాడులు చేసుకున్నారు.

రంగంలోకి దిగిన అబిడ్స్ ఏసీపీ చంద్ర శేఖర్, బేగంబజార్ ఇన్ స్పెక్టర్ విజయ్‌కుమార్‌లు ఇరు వర్గాలను సముదాయించి బేగంబజార్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సీసీ కెమెరాల ఆధా రంగా ఘ ర్షణకు జరిగిన తీరును పోలీసులు పరిశీలించి..ఇరు వర్గాలపై కేసులు నమోదు చేశారు. దాడిలో గాయపడిన వారిని వైద్య చికిత్సల నిమిత్తం ఉస్మానియా ద వాఖానకు తర లించారు. నుమాయి ష్‌లో వరుసగా జరుగుతున్న ఘటనలతో సందర్శకులు, స్టాళ్ల నిర్వాహ కులు,స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సకాలంలో ఘటనా స్థలానికి చేరు కొని చిన్న ఘర్షణ పెద్దది కాకుం డా చర్యలు చేపట్టిన అబిడ్స్ ఏసీపీని, ఇన్‌స్పెక్టర్ విజయ్ కుమా ర్‌ల పనితీరును పలువురు ప్రశంసించారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్

పరిగిలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేస్తున్న సీపీఎం నాయకులు

పరిగి, ఫిబ్రవరి 2: కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలమైనదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంక టయ్య విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ ఆదివారం సీపీఎం ఆధ్వర్యంలో పరిగిలోని అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలకు, సామాజిక వెనుకబడిన తరగతులకు, రైతులకు వ్యతి రేకంగా ఉందన్నారు. బడ్జెట్‌లో వ్యవసాయ, విద్య, వైద్య రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన విమర్శించారు. గ్రామీణ పేదలకు ఉపయోగపడుతున్న ఉపాధిహామీ చట్టానికి బడ్జెట్ లో నిధులు తగ్గించడం పేదల కడుపు కొట్టడమేనన్నారు. అన్ని రంగాలకు న్యాయబద్ధంగా బడ్జెట్ కేటాయించే విధంగా సవరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు హబీబ్, సత్తయ్య, రఘురాం, శేఖర్, రాజేందర్, సాయి, వినోద్, నర్సింలు, బాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తు వీడుదాం.. ఆదర్శంగా బతుకుదాం..



రుద్రారంలో జిల్లా దిశా కమిటీ సభ్యులతో గ్రామస్తులు

ధారూరు, ఫిబ్రవరి 2: మద్యం మత్తును వీడుదాం..ఆదర్శంగా బతుకుదామని వికారాబాద్ జిల్లా దిశా కమిటీ సభ్యుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఆయన నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రుద్రారం గ్రామంలో పది సంవత్సరాలుగా మద్యపాన నిషేధం అమలులో ఉందని తెలిపారు. గ్రామంలో మద్యపాన నిషేధంపై స్వచ్ఛందంగా తీర్మానం చేసు కోవడం అభినందనీయం అని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ వెంక టయ్య, మోహన్‌రెడ్డి, యాదగిరి, శంకర్, సుధాకర్, విజయలక్ష్మి, అనిల్‌కుమార్, రాంచం ద్రయ్య, పెద్దలు, యువకులు, నాయకులు తదితరులు ఉన్నారు.

ట్రాలీఆటో ఢీకొని సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి

ప్రతిభాచంద్ (ఫైల్)

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 2 : ఉద్యోగం నుంచి వస్తుండగా రాంగ్‌రూట్‌లో వచ్చిన ట్రాలీఆటో ద్విచక్రవాహనాన్ని ఢీకొట్ట డంతో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతిచెందాడు. ఈ సంఘటన గచ్చి బౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలి పిన వివరాల ప్రకా రం...కొండాపూర్ మసీద్‌బండా పీజీ హాస్ట ల్‌లో నివసించే ప్రతిభాచంద్ (25) గచ్చిబౌలిలోని ఐటీ కారిడా ర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో ప్రతిభాచంద్ రాయ ల్‌ఇన్‌ఫీల్డ్‌పై గచ్చిబౌలి కార్యాలయం నుంచి విధులు ముగించుకొ ని మసీదుబండా వైపు వెళ్తున్నాడు. మార్గమధ్యలో గచ్చిబౌలి స్టేడియం ముందు రాంగ్‌రూ ట్‌లో వచ్చిన పాలప్యాకెట్ల లోడ్ కలిగిన ఆటోట్రాలీ ఢీకొట్టింది. ఈ సంఘటనలో తీవ్రగాయా లైన ప్రతిభాచంద్‌ను సమీపంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియా మా ర్చురీకి తరలించారు. ప్రమాదానికి కారణమైన ఆటోడ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసు కొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

సీసీ రోడ్డు పనులను నాణ్యతగా చేపట్టాలి

బషీరాబాద్, ఫిబ్రవరి 2 : మండల పరిధిలోని మంతట్టి గ్రామంలో రూ. 10లక్షల ఉపాధి హామీ నిధులతో చేపడుతున్న సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని గ్రామస్తులు కోరారు. గ్రామంలో రెండు రోజులుగా సీసీ రోడ్డు పనులు కొనసాగుతున్నాయి. రోడ్డు పనులను నాసిరకంగా చేపట్టినట్లు ఆదివారం గ్రామ ప్రజలు విలేకర్లకు తెలియ జేయ డంతో, విలేకర్లు గ్రామాన్ని సందర్శించగా పనులు నిబంధనల ప్రకారం చేయడం లేదని వారు వాపోయారు. సిమెంట్ తక్కువగా వేస్తున్నారని చెప్పినా వినడం లేదని, సీసీ రోడ్డు అడుగు భాగంలో ప్లాస్టిక్ కవర్ వేయకుండానే రోడ్డు పనులు చేస్తున్నారని తెలిపారు. పదికాలాలపాటు ఉండాల్సిన రోడ్డు ఇలా నిర్మిస్తే ఎలా అని పేర్కొన్నారు. ఆదివారం కావడంతో అధికారులు ఎవరూ కూడా పనుల వద్దకు రారని అదే అదునుగా తీసుకొని రోడ్ల నిర్మాణం చేస్తున్నారని ఆగహాం వ్యక్తం చేశారు. ఈ విషయంపై ఎంపీడీవో విజయ్‌కుమార్‌ను వివరణ అడుగగా మార్చి నెల లోపు పనులు పూర్తి చేయాలి కాబట్టి కాంట్రాక్టర్ త్వరగా చేస్తున్నారని తెలిపారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ధారూరు, ఫిబ్రవరి 2: అనుమతులు లేకుం డా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేసి నట్లు ధారూరు అటవీశాఖ అధికారులు తెలి పారు. ఆదివారం అటవీశాఖ అధికారులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివా రం రాత్రి ధారూరు రేంజ్ పరిధిలోని రాస్నం అటవీ ప్రాంతంలో ధారూరు రేంజ్ సిబ్బంది గస్తీ తిరుగుతుండగా అటవీ మా ర్గం గుండా దేవనూరు వాగు నుంచి ఇసు కను రెండు ట్రాక్టర్లలో తరలిస్తుండగా వాటి ని స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ఇసుకను తరలిస్తున్న వారు యాలాల్ మండలం దేవనూరు గ్రామానికి చెందిన పాషా, నరేందర్‌లుగా గుర్తించి నట్లు తెలిపారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ శ్రీ మెరిగల యేసుపాదం తండ్రి ఎమ్.సుందర రావు, నివాసం: కూకట్‌పల్లి, హైదరాబాద్ వారు ఎస్ఆర్ఓ, అబ్దుల్లాపూర్‌మెట్ రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామం మరియు జి.పి., అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం (గతంలో హయత్‌నగర్ రెవెన్యూ మండలం) వద్ద గల సర్వే నెం.లు 144 మరియు 146/A, లో 1200 చ.గజాలు లేదా 1003.02 చ.మీటర్లు విస్తీర్ణం ప్లాట్ నెం.325 కలిగిన ఖాళీ భూమిని (దిగువ ఆస్తి షెడ్యూల్‌లో మరింత వివరముగా పేర్కొనబడినవి) ఎస్ఆర్ఓ, అబ్దుల్లాపూర్‌మెట్ వద్ద 26.09.2018 తేదినాటి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.7821/2018 ద్వారా కొనుగోలు చేసినవారు 1. శ్రీ కందల వెంకట్ రెడ్డి తండ్రి కె.లక్ష్మారెడ్డి, 2. శ్రీ కుందూరు గోపాల్ రెడ్డి తండ్రి కె.మారుత రెడ్డి, 3. శ్రీ కల్లం రాజ శేఖర్ రెడ్డి తండ్రి కె.వెంకట్ రెడ్డి, 4. శ్రీ గడగు శ్రీనివాస్ రెడ్డి తండ్రి జి.రామి రెడ్డి, 5. శ్రీ భీమవరపు శ్రీనివాస రెడ్డి తండ్రి Bh నాగి రెడ్డి వారి నుండి కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

పైన తెలిపిన దానికి సంబంధించి ఎవరైనా అమ్మకం, తనఖా, లీజు, ధారణాధికారం, గిఫ్ట్, వారసత్వం, స్వాధీనత లేదా ఇతరత్రా వంటి ఏదేని డాక్యుమెంట్ల ద్వారా సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఏదేని క్లెయిం, అభ్యంతరం, హక్కు, ట్రస్టీల్ లేదా ప్రయోజనం కలిగి ఉన్నచో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 (పదిహేను) రోజుల్లోగా మద్దతునిచ్చే డాక్యుమెంట్లతో సహా కౌన్సిల్ అయిన దిగువ సంతకందారునికి దిగువ తెలిపిన చిరునామాలో వ్రాతపూర్వకంగా తెలియజేయాల్సిందిగా కోరడమైనది.

పైన తెలిపిన నిర్దేశిత సమయంలోగా ఎలాంటి అభ్యంతరాలు అందనిచో సదరు షెడ్యూల్ ఆస్తికి సంబంధించి ఎలాంటి క్లెయింలు లేదా రుణభారాలు లేవని భావించబడును మరియు సదరు లావాదేవీ పూర్తిచేయబడును.

షెడ్యూల్ ఆస్తి

ఎస్ఆర్ఓ అబ్దుల్లాపూర్‌మెట్ రిజిస్ట్రేషన్ సబ్‌జిల్లా క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామం మరియు జి.పి., అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం (గతంలో హయత్‌నగర్ రెవెన్యూ మండలం) వద్ద గల సర్వే నెం.లు 144 మరియు 146/A లో 1200 చ.గజాలు లేదా 1003.02 చ.మీటర్లు విస్తీర్ణం ప్లాట్ నెం.325 కలిగిన ఖాళీ భూమి యావత్ మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.326, దక్షిణం: 30' వెడల్పు రోడ్, తూర్పు:30' వెడల్పు రోడ్, పడమర: 30' వెడల్పు రోడ్.

గమనిక: ఈనాడు మరియు నమస్తే తెలంగాణ దినపత్రికల్లో 02.02.2025 తేదీనాటి ప్రచురణలో విక్రయదారు పేరు పొరపాటున తప్పుగా ప్రచురితమైనది. ఇందునిమిత్తమే ఈ ప్రకటన జారీచేయబడినది.

ఏవేని అభ్యంతరాలకు సంప్రదించండి:

ఎ.భరత్ కుమార్ రెడ్డి, జి.నరేందర్ రెడ్డి, అడ్వకేట్స్,
ప్లాట్ నెం.202, కేదార్ అబోడ్ A-C గార్డ్స్, ఐటి టవర్స్ లేన్, హైదరాబాద్-500004,
మొబైల్ నెం.లు: 9390008557, 9347578862

IN THE COURT OF THE III ADDL. DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT: AT: L.B NAGAR
O.S No. 147 Of 2023
Between:
Smt. Begari Manjula & others
... Plaintiffs
AND
Smt. Sidduluri Yadamma & others
.... Defendants
To,
1. Smt.Pityara Amrutha, W/o. Pityara Venkataiah, D/o.Sidduluri Somaiah, aged about 48 years, Occ: Household, R/o. H.No.1-70, Sathamarai Village, Shamshabad Mandal, Ranga Reddy District-500052, T.S. **2. Smt. Kavali Srilatha,** D/o.Kavali Narsimulu @ Narsimha, Aged about 28, Occ: Household, H.No.4-7, Peddamangalaram Village, Moinabad Mandal, Ranga Reddy District, T.S. **3. Syed Saleem,** S/o.Syed Janimiya, Aged about 51 years, Occ: Business, R/o.Moinabad Village & Mandal, Ranga Reddy District, T.S. **4. Dandu Jangaiah,** W/o.Late Chandraiah, Aged about 57 years, Occ: Agriculture, R/o. Appareddyguda, H/o.Kanakamamidi Village, Moinabad Mandal, Ranga Reddy District, T.S. **5. Baindla Samaiah,** S/o.B. Maisaiah, Aged about 54 years, Occ: Business, R/o.2-19/2, Murthujaguda Village, Moinabad Mandal, Ranga Reddy District, T.S. **6. Gunja Venkatesh,** S/o.Lingamaiah, Aged about 44 years, Occ: Business, R/o.9-4, Himayathsagar Village, Gandipet Mandal, Ranga Reddy District, T.S. ...Defendant No.7,13 to 15, 20,21
Sirs/Madam,
Please take notice that the plaintiffs filed above Suit for Partition, separate possession and declaration to declare the registered documents as null and void against the defendants in respect of suit property A i.e., agriculture land bearing Sy.No.554/A, (554/AA, 554/AA1, 554/AA2), admeasuring Ac.8-30 gts., situated at Peddamangalaram Village & G.P., Moinabad Mandal, Ranga Reddy District, T.S., and B Suit property i.e., agriculture land bearing Sy.No.441, (441/A, 441/AA, 441/E,441/1,441/A1, 441/A/2/1, 441/A/2/2), admeasuring Ac.10-28 gts., situated at Kanakamamidi Village & G.P., Moinabad Mandal, Ranga Reddy District, T.S . The above suit is posted to 07-02-2025 at 10.30 A.M., for your summons. If you fails to appear on the said date and time, the matter will be decided in your absence.
(BY ORDER OF COURT)
Kasoju Yadagiri (AP3045/95) Advocate
Sri Sai Nilayam, 9-1-33/29/A, Langerhouse, Hyderabad-8. Cell: 9848827443.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE CUM VIII ADDL. CHIEF JUDICIAL MAGISTRATE AT : CHEVELLA
E.P No. 2 OF 2023
IN
O.S NO. 265 OF 2019
Between:
Baddula Narsimha & another
...Decree Holders
AND
Sirigiri Laxmaiah & others
...Judgement Debtors
PUBLIC NOTICE
To
Sirigiri Laxmaiah, S/o. Gouraiah, Aged about 65 years, Occ: Agriculture, R/o. H.No. 4-12, Bakaram Jagir Village, Moinabad Mand